


తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్


## అలరించిన ఆమనగల్లు భజన బృందం



**ఆమనగల్లు, అక్టోబర్ 23 (అక్షర గళం):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి ఆలయ దక్షిణమాడవీధిలోని నిత్యకళావేదికపై రంగారెడ్డి జిల్లా ఆమనగల్లుకు చెందిన (అయ్యప్ప కొండ దేవాలయం) శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయ భజన బృందం వారి భజన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో భజన బృందం అధ్యక్షుడు నందు చారి, ఉపాధ్యక్షుడు ఆర్. శ్రీను, కార్యదర్శి గాజుల శ్రీనివాస్, సహకార దర్శి గాజుల వెంకటేష్, సభ్యులు బిట్టు సాయిలు, గోవర్ధన్, నారాయణ, మల్లేష్, రాములు, దావా నర్సింహా, ముక్కెరి కృష్ణయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.





## రోడ్డు మరమ్మతులు చేయించిన కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్

**వెల్దండ, అక్టోబర్ 24 (అక్షర గళం):** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ కుప్పగండ్ల గ్రామం నుండి గొల్లోనిపల్లి వరకు రోడ్డు మరమ్మతులు చేయించారు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడం వలన వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుప్పగండ్ల సర్పంచ్ మొక్తాల శేఖర్ సొంత డబ్బులతో జేసీబీని ఏర్పాటు చేసి చెట్లను తొలగించారు కుప్పగండ్ల గొల్లోనిపల్లి గ్రామస్తులు యువకులు మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగయ్య గౌడ్ కృష్ణయ్య సాలయ్య సత్యనారాయణ శంకర్ జంగయ్య జగన్ మల్లేష్ రమేష్ రాములు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య

**వెల్దండ, అక్టోబర్ 24 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన సింగరాజు వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా



ఉండాలని మనోధైర్యాన్ని ఇచ్చారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సిర్సనగండ్ల శేఖర్ కట్ట అనిల్ కుమార్ బిట్టి వెంకటేష్ బిట్టి సైదులు కొప్పు నరసింహ, బిట్టి గోపాల్, మక్కపల్లి యాదగిరి నాగిళ్ల శివరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయ అందజేత

**వెల్దండ, అక్టోబర్ 24 (అక్షర గళం):** వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామానికి చెందిన పోడేండ్ల అనూష అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మృతురాలి కుటుంబ సభ్యులను



పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గండికోట రాజు 2000 వేల రూపాయలు ఆర్థిక సహాయ చేశారు ఉప్పల వెంకటేష్ ట్రస్ట్ ద్వారా 3000 రూపాయలు రాచూర్ మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య 2000 వేల మొత్తం 7000 వేల రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు రాచూర్ మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గండికోట రాజు ఆర్థిక సహాయ అందజేత ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**వెల్దండ అక్టోబర్ 24 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన సింగరాజు వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ సింగరాజు వెంకటయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు పరామర్శించిన వారు నారాయణ నాయక్ కొయ్యల పుల్లయ్య చిమ్ముల తిరుపతి రెడ్డి గుద్దేటి కిష్టాల్ రేవెల్లి



దుర్గయ్య మారేపల్లి శ్రీను దాసరి మహేష్ గంగ పోగు ఆంజనేయులు పుట్ట శివ మట్ట భరత్ గౌడ్ ఎండి సమీర్ గంగాపురం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# వ్యర్థాలతో నిండిపోయిన వసతి గృహాలు..

### కార్మికుల సమ్మెతో పేరుకుపోయిన చెత్తాచెదారం..

### గిరిజన సంక్షేమం గాలికి వదిలేసిన వైనం..

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 24 (అక్షర గళం):** జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలలో పనిచేస్తున్న డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ కార్మికులు గత 40 రోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో వసతి గృహాలు



వ్యర్థాలతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. వసతి గృహాలు శుభ్రం చేసే వారు లేక ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి అపరిశుభ్రత మధ్యలోనే వంటశాల మరియు హాస్టల్ నిర్వాహన జరిగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్నిచోట్ల కళాశాలలో చదువుకునే విద్యార్థులు తమ వసతి గృహాలను సాధ్యమైనంత మేరకు శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రీ మెట్రిక్ వసతి గృహాలలో ఆశ్రమ పాఠశాలలో ఇ దుకు భిన్నమైన పరిస్థితి కనబడుతుంది. హాస్టల్ పరిసర ప్రాంతాలు మొత్తం వ్యర్థాలు తో నిండిపోయి అపరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థులు అనారోగ్య పాలయే సందర్భాలు లేకపోలేదు. ఉన్న ఒకరిద్దరు శాశ్వత సిబ్బందితో వసతి గృహాల నిర్వహణ చేయాలంటే చాలా భారంగా మారిందని ఒక్కొక్కసారి విద్యార్థులకు వసతి గృహంలో భోజనం ఏర్పాటు చేయడానికి ఇబ్బంది పడుతున్నట్లుగా వార్డెన్లు వాపోతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి తిరిగి విధుల్లోకి చేర్చుకొని వసతి గృహాల నిర్వహణ సజావుగా సాగేలా చూడాలని వార్డనలు కోరుతున్నారు..

### గిరిజన సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం...

గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు పి ఎం హెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు వస్తున్న జీతాలను కుదిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 64 మరియు 527 కు వ్యతిరేకంగా గిరిజన హాస్టల్ వర్కర్స్ యూనియన్ జేఏసీ గత నెల సెప్టెంబర్ 12వ తేదీ నుండి విధులు బహిష్కరిస్తూ సమ్మెకు ఉపక్రమించారు. గతంలో డైలీ వేస్ వర్కర్లకు 26, 800 జీతం వచ్చేదని దానిని ఇప్పుడు 11700కు తగ్గించారని అలాగే ఔట్సోర్సింగ్ వర్కర్లకు 15, 600 జీతం




వచ్చేదని దాన్ని ఇప్పుడు 9200 కు తగ్గించడం ఎంతవరకు న్యాయమని డిమాండ్ చేశారు. గిరిజన హాస్టల్ వర్కర్స్ యూనియన్ తలపెట్టిన సమ్మెకు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. కన్న బిడ్డల కంటే ఎక్కువ ప్రేమ బాధ్యతతో విద్యార్థులకు సమయానికి టిఫిన్ భోజనం స్నాక్స్ అందించడం మరుగుదొడ్లు శుభ్రం చేయడం హాస్టల్ పరిసరాలను రూమ్స్ ను శుభ్రం చేయడం లాంటి పనులు చేస్తూ వస్తున్నామని ఇప్పుడు మా సమ్మె వల్ల హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కుంటుపడుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్ వర్కర్స్ యొక్క సమస్యలను పరిష్కరించి చేసిన పనికి జీతం జీతానికి భద్రత కల్పించాలని జేఏసీ డిమాండ్ చేశారు..

## ‘జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం’ : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు,అక్టోబర్ 24(అక్షర గళం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే విజయం అని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారానికి బయలుదేరి వెళ్లారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఏడు పోలింగ్ బూత్ లను తమకు ఎన్నికల ప్రచారానికి అప్పగించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ కు మరోమారు చావు దెబ్బ తప్పదు అన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు విజయ సోపానం అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, అమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎగిరిశెట్టి సత్యం, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మ నాయక్, నాయకులు శేఖర్ గౌడ్, జగన్, సురేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్ 24 (అక్షర గళం):** యాచారం మండలం తమ్మలోని గూడెం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికీ చెందిన తలాటి స్వామి, సాత్విక్ లను శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి లు పరామర్శించారు. ఈ మేరకు స్వామి ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరూ చిన్నారులు మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని ప్రభుత్వ పరంగా తగిన సాయం అందేలా చూస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. వారి వెంట నక్కపోతూ నర్సింహా, సురేందర్ రెడ్డి, వల్లభూదాసు నర్సింహ, పట్నం పరమేశ్, ప్రవీణ్, తలాటి విజయ్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్ 24 (అక్షర గళం):** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మించిన తుల్జా భవాని ఆలయంలో తుల్జా మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారి ఆలయంలో వేద పారాయణం, మండప పూజ, ప్రధాన హెూమాలు నిర్వహించారు. మంగళ నీరాజనాలతో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్టను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి 3 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించినందుకు అలయ



కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేవాలయాలను సందర్శించడానికి కొంత సమయాన్ని కేటాయించాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని గుర్తుచేశారు.

ఆలయాలు భారత సంస్కృతీ సంప్రదాయాలకు తార్కాణాలని తెలిపారు. కార్యక్రమంలో బోజ్య మహారాజ్, మాజీ సర్పంచులు భిక్య నాయక్, హరిచంద్ నాయక్, రాములు నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు పాండు నాయక్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, శీను నాయక్, టిక్ లాల్ నాయక్, నరేష్ నాయక్, జాన్యా నాయక్, రూప్ సింగ్ నాయక్, శీను నాయక్, అంజి, రాజు, రవి, రెడ్యా, బిచ్యా, హరియా, జగన్, చందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

